

## శివుడికి గో ప్రదక్షిణ

### విశేషంగా భావిస్తున్న భక్తులు

ఒక వైపు నగరంలో భూ ప్రకంపణలు..అదే సమయంలో 36వ డివిజన్ పుప్పాలగుట్టలోని శ్రీ ముత్యాలమ్మ ఆలయంలోకి ప్రవేశించిన ఐదు ఆవులు ఆలయం మొత్తం కలియ తిరగడంపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు. భూకంపం వచ్చిన సమయంలోనే బుధవారం ఉదయం 7.24 నుంచి 7.30 గంటల మధ్య ముత్యాలమ్మ ఆలయంలోని శివుడి దగ్గరకు ఆవులు రావడాన్ని భక్తులు విశేషంగా భావిస్తున్నారు.– **వరంగల్ వాయిస్, కాశిబుగ్గ**



# వరంగల్ వాయిస్

*Evening Daily*

సంపుటి : 04 | సంచిక : 73
పేజీలు : 08 | వెల: రూ.5/-

బుధవారం
డిసెంబర్ 04, 2024

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


- హెచ్చరిస్తున్న శాస్త్రవేత్తలు
- తీవ్రత 6కు మించకపోవచ్చు
- నది పరివాహక ప్రాంతాల నుంచి 300 కి.మీ.వరకు ప్రభావం
- పాత, పగుళ్లు వచ్చిన భవనాలను ఖాళీ చేయడం మంచిదంటూ సూచన
- ఆందోళన చెందాల్సిన పని లేదంటున్న నిపుణులు

వివరాలు2లో..

# కొద్ది వారాల్లో.. మరో భూకంపం

తెలుగు రాష్ట్రాల్లో బుధవారం ఉదయం భూ ప్రకంపనలు భయాందోళనలకు గురిచేశాయి. ఉదయం 7.28 గంటలకు కొన్ని సెకండ్ల పాటు భూమి కంపించడంతో ఉమ్మడి జిల్లా ప్రజలు ఉలిక్కిపడ్డారు. ములుగు కేంద్రంగా వచ్చిన ఈ భూకంపం ప్రభావంతో దాదాపు 225 కి.మీ. వ్యాసార్థంతో భూమి 5 సెకండ్ల పాటు షేకయ్యింది. భూకంపం ప్రభావం రిక్టర్ స్కేల్ పై 5.3గా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో భూ ప్రకంపనలకు గల కారణాలపై ఎన్‌జీఆర్ఐ శాస్త్రవేత్తలు స్పందించారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఇలాంటివి కామన్ అని తేల్చి చెప్పారు. తెలంగాణ, ఏపీలో మరికొన్ని వారాల్లో మరో మారు భూకంపం వచ్చే అవకాశం ఉందంటున్నారు. అయితే ప్రస్తుతంతో పోల్చితే తక్కువ తీవ్రతతో ఈ ప్రకంపనలు ఉంటాయంటున్నారు. అందువల్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన పని లేదంటున్నారు. అయితే పాత భవనాలు, పగుళ్లు వచ్చిన భవనాలను ఖాళీ చేయడం మంచిదంటూ సూచిస్తున్నారు. 1969లో భద్రాచలంలో 5.7 తీవ్రతతో నమోదైన భూకంపమే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అత్యధిక తీవ్రత కలిగిందంటున్నారు. భూ ప్రకంపనల తీవ్రత 6 దాటితేనే నష్ట ప్రభావం ఎక్కువగా ఉంటుందంటున్నారు. అయితే తెలుగు రాష్ట్రాలు భూకంపం విషయంలో డేంజర్ జోన్ లో లేవంటున్నారు.

- వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి



2లో..

## కార్యదర్శుల సమస్యలు పరిష్కరించండి

- కలెక్టర్ కు టీఎన్ జీఓస్ వినతి
- సానుకూలంగా స్పందించిన ప్రావీణ్య



2లో..

## ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా..

- ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి
- ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



8లో..

## మాది ప్రజా ప్రభుత్వం

- ఏడాదిలోనే అద్భుత విజయాలు
- వెయ్యి కోట్ల పనులు ప్రారంభం
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



8లో..

## దొందూ దొందే..

- కాంగ్రెస్ మోసాలపై బీజేపీ బైక్ ర్యాలీ
- ప్రారంభించిన జిల్లా నేతలు



# కొద్ది వారాల్లో మరో.. భూకంపం

- హెచ్చరిస్తున్న శాస్త్రవేత్తలు
- తీవ్రత 6కు మించకపోవచ్చు
- నది పరివాహక ప్రాంతాల నుంచి 300 కి.మీ.వరకు ప్రభావం
- పాత, పగుళ్లు వచ్చిన భవనాలను ఖాళీ చేయడం మంచిదంటూ సూచన
- ఆందోళన చెందాల్సిన పని లేదంటున్న నిపుణులు

**వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి :** రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో బుధవారం ఉదయం 7.28 గంటలకు భూప్రకంపనలు వచ్చాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాతోపాటు రంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం చర్ల, చింతకాని, నాగులవంచ మండలాల్లో భూమి ఐదు సెకండ్లపాటు కంపించింది. అదే విధంగా జనగామ జిల్లాలో కూడా భూమి స్వల్పంగా కంపించినట్లు తెలిసింది. భూకంపం ప్రభావం రిక్టర్ స్కేల్ పై 5.3గా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. అయితే పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ లోనూ ఈ ప్రకంపణలు నమోదయ్యాయి. విజయవాడ నగరంతోపాటు జగ్గయ్యపేట చుట్టు పక్కల ప్రాంతాల్లో భూమి కంపించింది. దీంతో ఇళ్లు, అపార్టుమెంట్ల నుంచి ప్రజలు భయంతో బయటికి పరుగులు తీశారు. సుమారు మూడు నుంచి ఐదు సెకండ్ల పాటు భూమి కంపించడంతో ఇండ్లలోని వస్తువులు కింద పడిపోయాయి. ఇంటి తలుపులను ఎవరో బాదుతన్నట్లు శబ్దం వినిపించింది. నిలబడి ఉన్న వారు ఒక్క సారిగా ఊగిపోవడం కనిపించింది.

## మేడారంలో..

మేడారంలో సమ్మక్క–సారక్క గద్దెలు బుధవారం వణికిపోయాయి. ఉదయం 7.28 గంటలకు ఆ తల్లుల గద్దెలపై ఉన్న ఇనుప గ్రిల్స్ ఉగిపోయాయి. భూకంపం ప్రభావం రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రతతో నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. సారక్క గద్దె వద్ద ఉన్న సీసీ కెమెరాల్లో ఈ దృశ్యాలు కనిపించాయి. భూమి కంపించిన సమయంలో గద్దె వద్ద ముగ్గురు ఉన్నారు. వీరిలో ఒకరు గద్దె వద్ద కూర్చుని పూజ చేస్తుండగా, మరొకరు సమీపంలో నిలబడ్డారు. ఓ మహిళ కూడా ఆ గద్దె వద్దే ఉన్నది. భూమి కంపిస్తున్న సమయంలో.. ఆ ముగ్గరూ కొంత ఆందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందో వాళ్లకు అర్థం కాలేదు. కొద్ది సేపు అటూ ఇటూ చూశారు. తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో.. గద్దెల చుట్టు ఉన్న గ్రిల్స్ ఊగినట్లు సీసీ కెమెరాల ద్వారా స్పష్టమైంది.

## తీవ్రత 6 దాటితే ప్రమాదం..

భూకంప తీవ్రత 6 వరకు ఎలాంటి ప్రమాదం లేదని, అది దాటితేనే నష్ట తీవ్రత ఎక్కువగా ఉంటుందని ఎన్‌జీఆర్ఐ సైంటిస్ట్ డాక్టర్ శేఖర్ తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో భూ ప్రకంపనలు కామన్ అని తేల్చి చెప్పారు. మళ్లీ భూ ప్రకంపలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆయన వెల్లడించారు. అయితే భూకంపం తీవ్రత 6కు మించకపోవచ్చని అభిప్రాయపడ్డారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలపైనే భూకంపం ప్రభావం ఎక్కువ ఉందని పేర్కొన్నారు. నది పరివాహక ప్రాంతాల నుంచి 300 కి.మీ. వరకు దీని ప్రభావం కనిపిస్తుందన్నారు. అందువల్లే హైదరాబాద్‌లోనూ భూమి కంపించిందన్నారు. మళ్లీ భూ ప్రకంపనలు వచ్చే అవకాశాలు ఉన్నందున పాత భవనాలు, పగుళ్లు వచ్చిన భవనాల్లో నివసిస్తున్నవారు వాటిని ఖాళీ చేయడం మంచిదని సూచిస్తున్నారు. కాగా భద్రాచలంలో 1969లో 5.7 తీవ్రతతో నమోదైనదే తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక తీవ్రత కలిగిందన్నారు. భూప్రకంపనలతో భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదంటున్నారు.

## మూడు నెలల్లోనే..

పచ్చని తాడ్వాయిపై ప్రకృతి కన్నెర్ర చేసినట్లు ఉంది. ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీన వచ్చిన వర్షం, ఈదురుగాలులతో మేడారం అడవుల్లో సుమారు 85 వేల చెట్లు నేలకూలాయి. సుమారు 50 నుంచి వంద ఏండ్ల నాటి మహావృక్షాలు కూడా ప్రకృతి ప్రకోపానికి తలవంచాల్సి వచ్చింది. తాడ్వాయి, ఏటూరునాగారం, గోవిందరావుపేట మండలాల్లోని 332.02 హెక్టార్లలో అడవులకు తీవ్ర నష్టం కలిగింది. ప్రకృతి బీభత్సం కారణంగా రూ.152.64 కోట్ల నష్టం వాటిల్లిందని అటవీ శాఖ అధికారులు ఇటీవల అంచనా వేశారు. అయితే బుధవారం ఆ ప్రాంతమే కేంద్రంగా భూకంపం సంభవించింది. ములుగు జిల్లాలోని మేడారం కేంద్రంగా 5.3 తీవ్రతతో భూమి కంపించింది. భూమిలో సుమారు 40 కిలోమీటర్ల లోతులో భూకంప తీవ్రత నమోదు అయ్యింది. దీంతో స్పందించిన శాస్త్రవేత్తలు గోదావరి నది సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంపై ప్రకృతి ప్రభావం ఎలా ఉందో అంచనా వేస్తున్నారు. నదీ పరివాహక ప్రాంతానికి సమీపంలోనే బొగ్గు గనులు కూడా ఉన్నాయి. దీంతో భూగర్భ నిపుణులు ఈ ప్రాంత సెసిమిక్ యాక్టివిటీపై లోతుగా అధ్యయనం చేస్తున్నారు. ఏది ఏమైనా మరి కొద్ది రోజుల్లో మరో భూకంపం రాబోతుందన్న వార్త జనంలో ఆందోళనకు గురి చేస్తోంది.

# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా..

- ఎమ్మెల్యే యశస్విని ఝూన్సీ రెడ్డి
- ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**వరంగల్ వాయిస్, తొర్రూర్ :** పట్టణంలోని హరిహర అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప మాలదారణ భక్తులు నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మామిడల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శాస్త్రోత్తంగా పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యకు వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ స్వామివారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామి కృప తప్పక ఉంటుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రజలంతా సుఖ, సంతోషాలతో ఉండాలని భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం, నియోజకవర్గ ప్రజలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటూ ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరపున కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, ఆలయ అర్చకులు, అయ్యప్ప స్వామి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శుల సమస్యలు పరిష్కరించండి

- కలెక్టర్ కు టీఎన్ జీఓస్ వినతి
- సానుకూలంగా స్పందించిన ప్రావీణ్య

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శుల ఫోరం బాధ్యులతో కలిసి టీఎన్ జీఓస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టర్ పి.ప్రావీణ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తన పరిధిలోని సమస్యలపై సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. రాష్ట్ర స్థాయి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ తోపాటు టీఎన్ జీఓస్ బాధ్యులు కలెక్టర్ కు పుష్పగుచ్చం అందచేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్, సారంగపాణి, కార్యదర్శుల ఫోరం అద్యక్షులు అశోక్, కార్యదర్శి నరేష్, కోశాధికారి రాజు, కేంద్ర సంఘం అసోసియేట్ అధ్యక్షులు రఫీ, వెంకటేశం, శ్రీనివాస్, అర్శం శ్రీనివాస్, వేణు మాధవ్, యాదగిరి, వెంకన్న, కిషోర్, సతీష్, లావణ్య, జిల్లా టీఎన్ జీఓస్ నేతలు భరత్, ఎర్రాప్రగడ తదితరులు పాల్గొన్నారు.






# ఎంజీఎంలో మెరుగైన సేవలు

- వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- రేపు మంత్రి సురేఖతో క్యాంటీన్ ప్రారంభం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రజాపాలన ఏడాది కాలం పూర్తి అయిన సందర్భంగా విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఎంజీఎంలో మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదే విధంగా రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో ఎంజీఎంలో ఓపీ కౌంటర్లను నాలుగు నుంచి ఆరుకి, ఫార్మసీ కౌంటర్లను ఆరు నుంచి 10కి పెంచుతున్నట్లు తెలిపారు. అదే విధంగా దివ్యాంగులకు, మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఓపీ సెంటర్లను ఆధునీకరించి మంత్రి చేతుల మీదుగా ప్రారంభించుటతో పాటు ఎంజీఎం పరిసరాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, డీఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవో వరంగల్ సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి, డీఆర్ డీఓ కౌసల్యాదేవి, జడ్పీ సీఈవో రాం రెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పీడీఎల్ఏ టీం విజిటింగ్ పై సమీక్ష..

పోస్ట్ డిజాస్టర్ నీడ్స్ అసెస్మెంట్ (విపత్తు అనంతరం అవసరాల అంచనా ) పై జిల్లాను సందర్శించడానికి 30 మంది కేంద్ర బృందం గురువారం జిల్లాను సందర్శించనున్నందున సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర బృందం పర్యటనలో లైసెన్ ఆఫీసర్స్ నియమించుట, రూట్ మ్యాప్, తదితర ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుటకు ఆయా శాఖలతో సమీక్షించారు. జిల్లాలో 30 మంది కేంద్రం పర్యటించనున్న సందర్భంగా వారిని ఆరు టీములుగా విభజించి ఒక్కో టీంకు తాహసిల్దార్, ఎంపీడీవోను లైసెన్ ఆఫీసర్స్ గా నియమించడమైనదని, కేంద్ర బృందం పరిశీలనలో సంబంధిత జిల్లా అధికారులు, తహసీల్దార్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మండలాల తాహసీల్దార్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వాతావరణ మార్పు ప్రధాన సమస్యగా మారింది

**● ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొ. బిద్యాధర్ సుబుధి**




**వరంగల్ వాయిస్, నిట్ వరంగల్ :** డిపార్ట్‌మెంట్ ఆఫ్ సివిల్ ఇంజినీరింగ్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ ఈ నెల 3 నుంచి 7 వరకు ఎకోహైడ్రోలాజికల్ మోడలింగ్‌పై జియాన్ (గ్లోబల్ ఇనిషియేటివ్ ఆఫ్ అకాడెమిక్ నెట్‌వర్క్స్) కోర్సును నిట్ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, ప్రొఫెసర్ ఎస్.శ్రీనివాసరావు, డీన్, ఇంటర్నేషనల్ రిలేషన్స్, పూర్వ విద్యార్థులు వ్యవహారాలు, ప్రొఫెసర్ కె. వెంకట్ రెడ్డి, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ.. "వాతావరణ మార్పు నేడు ప్రధాన సమస్యగా మారిందని నీరు, వృక్షసంపద, నేలను అర్థం చేసుకోవడం ప్రస్తుత సవాళ్లను ఎదుర్కోవడానికి సహాయపడుతుందని తెలిపారు. ఈ అంశాలను కవర్ చేయడమే కోర్సు లక్ష్యమని నేను అనుకుంటున్నానన్నారు. పాల్గొనే వారికి గొప్ప అభ్యాస అనుభవాన్ని నేను కోరుకుంటున్నానని తెలిపారు. నిపుణులైన వక్త ప్రొఫెసర్ ఇంద్రజీత్ చౌబే, డీన్, కనెక్టికట్ విశ్వవిద్యాలయం, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, ప్రొఫెసర్ వి.వంశీకృష్ణ, సివిల్ ఇంజినీరింగ్, నిట్ వరంగల్‌తో కలిసి కోర్సును అందిస్తారన్నారు. ప్రొఫెసర్ వి.వంశీకృష్ణ, ఐదు రోజుల కోర్సును సమన్వయం చేస్తున్నాడని దేశవ్యాప్తంగా అధ్యాపకులు, పీహెచ్‌డీ స్కాలర్లు, రీసెర్చ్ సైంటిస్టులతో సహా 42 మంది పార్టిసిపెంట్‌లు ఈ కోర్సులో పాల్గొంటున్నారని తెలిపారు.

## అయ్యప్ప పరపతి సంఘం ద్వితీయ వార్షికోత్సవం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలోని అయ్యప్ప పరపతి సంఘం ద్వితీయ వార్షికోత్సవం బుధవారం సంఘ అధ్యక్షుడు గురుస్వామి సామల భిక్షపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సామల భిక్షపతి మాట్లాడుతూ అయ్యప్ప మాల ధారణ, శబరిమల యాత్ర ఖర్చులు నిమిత్తం సంఘ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.5000ల చొప్పున 50 మంది సభ్యులకు అందచేస్తున్నట్లు తెలిపారు. సంఘం ద్వారా పొదుపు చేసే స్వాములకు అన్ని విధాల సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. సంఘ ఉపాధ్యక్షులు దిద్ది రమేష్, కార్యదర్శి బొల్లపెల్లి సదానందం, కోశాధికారి మార్త సుమన్, వినుకొండ రాజ్ కుమార్, బాసాని బాలకృష్ణ, గట్టు కిషన్, గోరంట్ల ప్రశాంత్, వనం రమేష్, శ్రీకాంత్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం పని చేయండి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి ముందుకు రావాలని మాజీ డిప్యూటీ సీఎం స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండలోని ఆయన స్వగృహంలో రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన ఐకేపీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షురాలు మినుముల పద్మావతి యాదవ రెడ్డి దంపతులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి వారిని అభినందించారు. మీరు అభివృద్ధిలో ముందుండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు పాల్గొన్నారు.

## ఒకే రోజు మామ, కోడలు మృతి

**తిరుమలగిరి గ్రామంలో విషాదం**





**వరంగల్ వాయిస్, రేగొండ :** మండలంలోని తిరుమలగిరి గ్రామంలో మామ చావును చూసి తట్టుకోలేక కోడలు తనువు చాలించింది. మంగళవారం మామ మృతి చెందగా అంత్యక్రియలు పూర్తిచేసుకుని ఇంటికి వచ్చిన వెంటనే కోడలు మృత్యువాత పడడంతో తిరుమలగిరి గ్రామంలో విషాదం నెలకొంది. పూర్తి వివరాల్లోకి వెళితే తిరుమలగిరి గ్రామానికి చెందిన కట్ల రాజిరెడ్డి (96) సోమవారం సాయంత్రం 6.30 గంటలకు గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు మంగళవారం దహన సంస్కారాలు చేశారు. దహన సంస్కారాలు ముగించుకుని ఇంటికి వచ్చాక పెద్ద కోడలు ఉమాదేవి (60) ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన పరకాల ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే డాక్టర్లు గుండె పోటుతో మృతి చెందిందని నిర్ధారించారు. మృతుడు రాజిరెడ్డికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కాగా మృతుడు రాజిరెడ్డి భార్య, పెద్ద కొడుకు భగవాన్ రెడ్డి కొన్నేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. అప్పటి నుండి రాజిరెడ్డి ఆలన పాలన పెద్ద కోడలు ఉమాదేవి, చిన్న కొడుకు మల్లారెడ్డి చూసుకుంటున్నారు. ఈ క్రమంలోనే మామ, కోడలు ఒకేసారి చనిపోవడంతో గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

# పెరటి కోళ్లతో అదనపు ఆదాయం




**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి గిరిజన ఉప ప్రణాళిక కింద పర్వతగిరి మండలంలోని కమ్మలకుంట తండా గ్రామ పంచాయతీ పరిధిలోని 70మంది రైతులకు, నెక్కొండ మండలంలోని గేట్ పల్లి తండాలోని 20 మంది రైతులకు పెరటిలో పెంచుకోవడానికి అనువైన ఆరు వారాల రాజశ్రీ కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్లు శశాంక్, సాయికిరణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని రైతులు ఎక్కువగా పిండి పదార్థాలు తీసుకోవడం మూలంగా వాళ్లలో ప్రోటీన్ లోపం ఎక్కువగా ఉంటుందని, అదేవిధంగా గర్భిణీలకు అవసరమైనటువంటి ప్రోటీన్ దొరకక పుట్టేటువంటి పిల్లలు తక్కువ బరువుతో ఉండడం, ఎనీమియా బారిన పడుతున్నారని, అందుకని పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం వారు ఇంటి ఆవరణంలో పెంచుకొనడానికి వీలైనటువంటి రాజశ్రీ కోళ్లను రూపొందించడం జరిగిందన్నారు. ఇవి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కుక్కలు, పిల్లులు, జంతువుల నుంచి కాపాడుకోవడానికి అనుకూలంగా వీటిలో కాళ్లు పొడవుగా ఉంటాయి. వీటి ద్వారా వచ్చినటువంటి గుడ్లను వేరే కోళ్ల ద్వారా పొదిగించుకొని కూడా పెంచుకోవచ్చన్నారు. పొదిగించగా వచ్చినటువంటి కోడి పిల్లలను సుమారుగా ఒక పది రోజులు ఒక చిన్న ప్రదేశంలో ఉంచి వాటికి బల్బ్ ను ఉంచినట్లయితే వాటికి కావలసినటువంటి ఉష్ణోగ్రతను అందించడం ద్వారా కోళ్లు పెరగడానికి అస్కారం ఉంటుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక ఆదాయాన్ని సమకూర్చుకోవాలని కోరారు. మండల పశువైద్యాధికారి రాజు మాట్లాడుతూ రాజశ్రీ కోళ్ల పెంపకంతో అదనపు ఆదాయం లభిస్తుంది కాబట్టి, రైతులందరూ కోళ్లను జాగ్రత్తగా పెంచుకొని ఆర్థికంగా ఎదగాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, పశు వైద్యాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## షీ టీం అవగాహన సదస్సు



**వరంగల్ వాయిస్, న్యూ శాయంపేట :** నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీం ఎస్ఐ కంచి విద్యాసాగర్ అన్నారు. న్యూ శాయంపేట జాగీర్ గౌట్ హైస్కూల్ లో దాదాపు 200 మంది విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, టి-సేఫ్ ఆప్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930కి ఫిర్యాదు చేయాలని అన్నోన్ నెంబర్స్ నుంచి మహిళలకు ఎవరి నుండైన ఇబ్బందులుకు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీం వారికి సమాచారం ఇవ్వాలన్నారు. షీ టీం మొబైల్ నంబర్స్ సీపీ వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270 లకు ఫిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ శాయంపేట జాగీర్ గౌట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ డా.జె.సరోజ, షీ టీం నుంచి హెడ్ కానిస్టేబుల్ బి.సూర్యనారాయణ, ఉమెన్ కానిస్టేబుల్ సువార్త పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య కార్మికులకు 02 డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ చేతుల మీదుగా పురుషులకు డ్రెస్సులు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మార్సీలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండల విద్యా వనరుల కేంద్రం (ఎమ్మార్సీ) లో బుధవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం నిర్వహించి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం ప్రోత్సాహక పథకాలు ఇస్తుందని, వాటిని విద్యార్థులు వారి తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు, అశోక్, శిల్ప, జయరాజ్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా గుట్కా అమ్మకాలు

**వరంగల్ వాయిస్, గణపురం :** మండలంలోని పలు గ్రామాలలో గుట్కాలు, అంబర్ ప్యాకెట్ల అమ్మకాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. నిషేధిత పదార్థాలు బహిరంగంగా పుష్కలంగా వ్యసన పరులకు లభిస్తున్నాయి. అన్నం లేకున్నా.. వాటిని తినాలనుకునే వ్యసన పరులు ఎగబడి కొంటున్నారు. ప్రాణాంతకమైన క్యాన్సర్ బారిన పడతామని తెలిసినా కూడా విడవకుండా వాటికి బానిసలవుతున్నారు. అన్నం లేకున్నా పర్వాలేదు కానీ, గుట్కాల కావాలనుకునే వారు చాలామంది తయారయ్యారు. దీంతో వారి కుటుంబాలు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నాయి. పోలీసుల అధికారులు స్పందించి గుట్కా అమ్మకాలపై నిఘా ఉంచి వాటిని నివారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రభుత్వం అందిస్తున్న పోషక విలువ గల ఆహార పదార్థాలను భుజించినట్లయితే గర్భిణీ బాలింతలతో పాటు పుట్టిన బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించగలుగుతారని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. 4న ఉర్సు సీఆర్సీ భవన్ లో అంగన్వాడీ సూపర్ వైజర్ మాధవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చిన్నపిల్లలకు అక్షర అభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం ప్రారంభించారు. కోట్లాది రూపాయలు ప్రభుత్వం ఖర్చుపెట్టి ఆహార పదార్థాలు ప్రభుత్వం పంపిణీ చేస్తున్నందున ప్రతి మహిళా లబ్ధిదారులు వినియోగించుకోవాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు మాధవి, రమాదేవి, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ స్త్రీలు, పిల్లలు, మహిళలు, ఆయాలు పాల్గొన్నారు.

## రోడ్డు పోసి ప్రజల కష్టాలు తీర్చిన సనత్ పటేల్



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల నుంచి అలియాబాద్, పోచారం, గట్ల కనపర్తి మీదుగా హనుమకొండకు వెళ్లాలంటే అలియాబాద్ గ్రామం మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. అలియాబాద్ గ్రామ సమీపంలో రోడ్డు నిత్యం నీటితో ప్రమాదాలకు నిలియంగా మారింది. దానిని గమనించిన అలియాబాద్ గ్రామానికి చెందిన యువకుడు, బీఆర్ఎస్ పరకాల మండలం యూత్ అధ్యక్షుడు శాతరాశి సనత్ కుమార్ పటేల్, గ్రామ మాజీ సర్పంచ్ జంగిలి దేవేందర్ రావులు ముందుకు వచ్చి బుధవారం రోడ్డు పనిని దగ్గరుండి పూర్తి చేయడం జరిగింది. అలియాబాద్ గ్రామంతో పాటు చుట్టుపక్క గ్రామాల ప్రజలు వారిరువురిని అభినందించారు.

## అంతర్జాతీయ కరాటే పోటీల్లో రాణించిన పోలీస్ తనయుడు




**వరంగల్ వాయిస్, క్రైం :** అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కరాటే పోటీల్లో రాణించిన హెడ్ కానిస్టేబుల్ కుమారుడిని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ బుధవారం ఘనంగా సత్కరించారు. వివరాల్లోకి వెళితే మడికొండలోని సిటి పోలీస్ శిక్షణ కేంద్రంలో శిక్షకుడిగా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ తమిళ ఆనందం కుమారుడు సాయి వంశీ గత నెల నవంబర్ 7 నుంచి 10 వరకు గోవాలో నిర్వహించిన 24వ ఎఫ్ఎస్ కేఏ వర్డల్ కప్ కరాటే చాంఫియన్‌షిప్ పోటీల్లో సాయి వంశీ స్పారింగ్ విభాగంలో రజత పతకం గెలుచుకోగా, కాటా విభాగంలో కాంస్య పతకాన్ని గెలుచుకుని అంతర్జాతీయ కరాటే పోటీల్లో తన సత్తా చాటాడు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ తన కార్యాలయంలో సాయి వంశీని ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తమ పిల్లలకు క్రీడల్లో ఉన్న ఆసక్తిని గమనించి వారిని ప్రోత్సహించాలననారు. ముఖ్యంగా నిరంతరం విధులు నిర్వహించే పోలీసులు సైతం తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిండంతో పాటు క్రీడల్లో రాణించేందుకు పూర్తి సహకారం అందించడం సంతోషదాయకమని సీపీ తెలిపారు.

# విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ➡ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు సబ్ స్టేషన్ల ఏర్పాటు, గ్రామస్థాయిలో విద్యుత్ సమస్యలను గుర్తించాలని, రైతులను ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని ఎమ్మెల్యే యశస్విని ఝూన్సీ రెడ్డి ఆదేశించారు. తొర్రూరు మండల కేంద్రంలోని మిషన్ భగీరథ గెస్ట్ హౌస్ లో విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులు దృష్టి పెట్టాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విద్యుత్ అధికారులను ఆదేశించారు. బుధవారం తొర్రూరు మండల కేంద్రంలో గల మిషన్ భగీరథ గెస్ట్ హౌస్ లో విద్యుత్ శాఖ తొర్రూరు డీఈ మధుసూదన్, ఏడీఈ చలపతిరావుతో పాటు విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామాల్లో నెలకొని ఉన్న విద్యుత్తు సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. గ్రామాల వారీగా విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝూన్సీ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. లూజ్ లైన్ల సమస్య తీవ్రంగా ఉందని రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. లూజ్ లైన్ సమస్యలు పరిష్కరించి మిడిల్ పోల్స్ ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ బోరుబావులకు విద్యుత్ స్తంభాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించేందుకు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ప్రమాదకరంగా ఉండడంతో ప్రాణహాని జరుగుతుందని సమీక్షలో ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం రైతులను ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. విద్యుత్ ఓవర్ లోడ్ సమస్యను పరిష్కరించి, రైతులకు నాణ్యమైన విద్యుత్ను అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ శాఖ సమీక్షలో తొర్రూరు అర్బన్ ఏఈ జయప్రకాష్ నారాయణ, రూరల్ ఏఈ మహేష్, మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆమ్యానాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంచు సంతోష్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మేకల కుమార్, వార్డు కౌన్సిలర్లు, విద్యుత్ శాఖ సబ్ ఇంజినీర్లు, గ్రామపార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్ల ధర్నా




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా జరిగింది. ధర్నాకు ముందు ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుంచి ర్యాలీగా కలెక్టరేట్ వరకు చేరుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఆశా కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని, సీఐటీయూ జిందాబాద్ పెండింగ్ బకాయిలను చెల్లించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆశా వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు రాగుల రమేష్ పాల్గొని మాట్లాడుతూ ఆశాలకు ఫిక్స్డ్ వేతనం రూ.18,000 ఇవ్వాలని, బకాయి ఉన్న లెప్రసీ టీబి పల్స్ పోలియో ఎన్డీడీ సర్వే డబ్బులను వెంటనే ఇవ్వాలని, సంవత్సరానికి నాలుగు జతల యూనిఫార్మ్స్ ఇవ్వాలని రమేష్ డిమాండ్ చేశారు. రిటైర్ మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని ఇస్తున్న పారితోషకాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలని ప్రతి ఆదివారం, పండుగలకు సెలవులు నిర్ణయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ లీవులు ఇవ్వాలని కోరారు. ఆశాలకు పని భారం తగ్గించి పారితోషకంలో లేని పనులు చేయించరాదని రాగుల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం డీఆర్ఓకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు జె.శ్వేత, యాకూబి, కే.కల్పన, కే.సంధ్య, పుతిలి, రజిత, సీహెచ్ శ్రీవాణి, శోభ, కవిత, రమ, ఏ.సూర్యకళ, పి.సరిత, సుకన్య, సునీత, నవమణిలతో పాటు 300 మంది ఆశాలు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థుల గోస ప్రభుత్వానికి పట్టదా ?

### ● బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాంగ్రెస్ పాలనలో గురుకుల విద్యార్థులు పాఠశాలలో కంటే ఆసుపత్రులలోనే ఎక్కువ ఉంటున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. మనదైతే మంగళవారం మంది అయితే ఆదివారం అనే తీరులో ముఖ్యమంత్రి ఎందుకు ప్రవర్తిస్తున్నారని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అక్రమ అరెస్టులపై ఎప్పటికప్పుడు గొంతు చించుకున్న ముఖ్యమంత్రి నేడు రాష్ట్రంలో ఎక్కడికక్కడ ఎందుకు ఈ అక్రమ అరెస్టులు నిర్బంధాలను ప్రోత్సహిస్తున్నారన్నారు. ప్రభుత్వంగా మీరు గురుకుల విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమైతే ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ చిత్తశుద్ధితో విద్యార్థుల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేస్తే ఎందుకు ఉలిక్కిపాటు అన మండిపడ్డారు. ఎందుకు ఈ అడ్డగింతలు నిర్బంధాలు అరెస్టులు అన్నారు. గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కరించే సత్తా లేని ప్రభుత్వం అక్రమ అరెస్టులతో కాలం వెళ్లదీస్తుందని ఎద్దేవా చేశారు. ఒకప్పుడు తెలంగాణ గురుకుల పాఠశాలలో సీటుల కోసం ఎగబడ్డ తల్లిదండ్రులు నేడు గురుకుల పాఠశాలలకు తమ పిల్లలను పంపించాలంటే భయపడే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎవరెస్టు శిఖరాలను అధిరోహించిన గురుకుల విద్యార్థులు కాంగ్రెస్ పాలనలో కలుషిత ఆహారం తిని హాస్పటల్ బెడ్ లు ఎక్కుతున్నారు. రాష్ట్రంలో ఏదో ఒక మూల అనేక మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో హాస్పిటల్ లో పాలవుతుంటే రాష్ట్ర మంత్రివర్గం ప్రభుత్వ యంత్రాంగం ముఖ్యమంత్రి విజయోత్సవ సంబరాల పేరిట ప్రభుత్వ సొమ్ముతో జల్సా చేస్తుందని దుయ్యబట్టారు. ప్రపంచస్థాయి విద్యాలయాలు నెలకొల్పుతానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి కనీసం ఉన్న గురుకులాలనే కాపాడలేని పరిస్థితిలో ఉన్నాడు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయి విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి ఇంతవరకు సంక్షేమ శాఖ మంత్రి, విద్యాశాఖ మంత్రిని ఎందుకు నియమించలేకపోయారని ప్రశ్నించారు. ఢిల్లీకి హైదరాబాద్ కు తిరగడానికి మీకు సమయం సరిపోయిందా లేక ఢిల్లీకి డబ్బు మూటలు మోసే పనులు మంత్రివర్గాన్ని పూర్తిగా విస్తరించే పనిని మర్చిపోయారా అని ఎద్దేవా చేశారు.

# నిరుపేదల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** నిరుపేదల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రమాదవశాత్తు బాధపడుతూ మెరుగైనా చికిత్స కోసం ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తూ బుధవారం పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండలం, రాయపర్తి, పెద్దవంగర, మండలాలకు చెందిన వివిధ గ్రామాలోని 54 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన సుమారు రూ.17,లక్షల 02, వేల 500 విలువ గల చెక్కులను లబ్ధిదారులకు స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు హనుమాండ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రజారోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.. పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, పెద్ద మొత్తంలో సీఎం ఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా అనేక సంక్షేమాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమాలు పథకాలు చేపట్టబోతున్నమని తెలిపారు. సంక్షేమ పథకాలు, అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని, అప్లికేషన్ గడువును ఆరు నెలల నుండి సంవత్సరానికి పెంచినా ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలు ప్రమాదాల బారిన ఎవరైనా, తమ దృష్టికి తీసుకురావాలని, ప్రజలందరికీ సీఎంఆర్ఆఫ్ అప్లికేషన్లపై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు, నాయకులకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి వెంట. ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, రవీందర్ రెడ్డి, ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామపార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.



## ఘనంగా కనకదుర్గ అమ్మవారి 32వ వార్షికోత్సవం

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ లోని స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి 36వ వార్షికోత్సవం ఉత్సవాల సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు, పుష్పాభిషేకం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవితో పాటు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి, శ్రీ వీరాంజనేయ సాయిబాబా దేవస్థానం కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు భక్తులు పాల్గొన్నారు.




## హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న దాడులను నిరసిస్తూ హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ఐక్య వేదిక ప్రతినిధి పింగళి శ్రీనివాస్ మాట్లాడుతూ.హిందువులపై జరుగుతున్న దాడులను యావత్ సమాజం ముక్తకంఠంతో ఖండించాలన్నారు. బంగ్లాదేశ్ లో దాడులకు వ్యతిరేకంగా హిందువులను ఏకం చేసీ చైతన్యం చేస్తున్న ఇస్కాన్ ప్రతినిధి చిన్మయ్ కృష్ణదాస్ ను అరెస్ట్ చేసి రాజ ద్రోహం కేసు బనాయించడం దుర్మార్గమన్నారు. బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న హింసలను అడ్డుకునేందుకు భారత్ తో సహా పలు దేశాలు , ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని వారి విడుదలకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ర్యాలీలో హిందూ పింగళి శ్రీనివాస్, మురళి పాల్గొన్నారు



## సాఫ్ట్ బాల్ పోటీలకు దేవర కార్తీక్ ఎంపిక

**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ 9వ తరగతి విద్యార్థి , దేవర కార్తీక్ ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అండర్ –17 విభాగంలో నిర్వహించబడిన సాఫ్ట్ బాల్ పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి ,నిజామాబాదులో డిసెంబర్ 7 నుండి 9 వరకు మూడు రోజులపాటు జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు బి ప్రసన్న తెలియజేశారు . పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ధర్మసాగర్ మండల విద్యాధికారి డాక్టర్ రాందన్ దేవర కార్తీక్ నం అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలి

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలో తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్ని గౌడ సంఘాలు కలుపుకొని, బహుజన విప్లవ వీరుడు, గౌడ సంఘాలకు స్ఫూర్తి దాత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్ట, స్థల సేకరణ అనుమతి ఇప్పించుటకు స్థానిక శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్, స్థానిక ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వెన్నం లక్ష్మారెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, మున్సిపల్ సీపీఎం ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య, సీపీఐ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధి, మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లను కలసి మహబూబాబాద్ పట్టణంలో గల కురవి గేట్ నందు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ, స్థల సేకరణ గూర్చి అందరికీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు జేరి పోతుల వెంకన్న గౌడ్, గౌడ సంఘాల JAC కన్వీనర్ సమ్మెట వెంకన్న గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్, గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న గౌడ్, గీతా పనివారల సంఘం అధ్యక్షులు నక్క నాగార్జున గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ చిత్తనూరి శ్రీనివాస్ గౌడ్, జర్నలిస్టు ఈరగాని భిక్షపతి గౌడ్, కో కన్వీనర్ గాడిపెల్లి శ్రీహరి గౌడ్, గౌడ సంఘాల గౌరవాధ్యక్షులు బిక్కి వెంకటేశ్వర్లు గౌడ్, ముత్యం వెంకన్న గౌడ్, బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, మద్దెల శ్రీనివాస్ గౌడ్, గాడిపెల్లి శేఖర్ గౌడ్, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్, లింగాల వీరభద్రం గౌడ్, తండ సందీప్ గౌడ్, బుడిగే భద్రసేన గౌడ్, గడ్డం సమ్మయ్య గౌడ్, కుంభం యాదగిరి గౌడ్, జేరిపోతుల గణేష్ గౌడ్, గడ్డం విజయ్ గౌడ్, ఉమ్మగాని మధు గౌడ్, మడత వెంకన్న గౌడ్, చిత్తలూరు ఉపేందర్ గౌడ్, నలమాస రవి గౌడ్ , గడ్డం సమ్మయ్య గౌడ్, శామకూరి కృష్ణయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం బీసీల లెక్కలు తేల్చాల్సిందే

- **జనాభా దమాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్ ఇవ్వాలి బీసీ సంక్షేమ సంఘం**
- **వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ రేపు డిసెంబర్ 5వ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టనున్న మహాధర్నా కార్యక్రమానికి కాజీపేట రైల్వే స్టేషన్ నుండి బయలు దేరుతున్న బీసీ విద్యార్థి సంఘం నాయకులకు జెండా ఊపే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ కేంద్రం త్వరలో చేపడుతున్న జనాభా లెక్కల్లో బీసీల కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. దేశంలో సగ భాగానికి పైన ఉన్న బీసీలకు గణాంకాలు లేని కారణంగా విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో వెనుకబడి పోతున్నారని అన్నారు. ఎప్పుడో బ్రిటిష్ ప్రభుత్వం హయాంలో బీసీలు లెక్కలు తీయడం జరిగిందని, ఆ జనాభా లెక్కల ప్రకారం ఇప్పటికి రిజర్వేషన్ అమలవుతున్నాయని, దీనివలన బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. కేంద్రం ఖచ్చితంగా బీసీల లెక్కలు తీయాల్సిందేనని డిమాండ్ చేశారు. రేపు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల కులగణన చేపట్టాలనే ప్రధాన డిమాండ్ తో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీల మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా బీసీ ముఖ్య నాయకులు హాజరవుతున్నారని అన్నారు. ఢిల్లీకి బయలుదేరిన వారిలో బీసీ విద్యార్థి సంఘం కేయూ ఇంచార్జి ఆరేగంటి నాగరాజు గౌడ్, బొస్క నాగరాజు, ముత్యాల సాయి గౌడ్, శ్రీకాంత్, మహేందర్, మహేష్, వినోద్, సాయి వరుణ్ ఉన్నారు.





## బాక్సింగ్ అండర్- 19కు చందన ఎంపిక

### అభినందించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్ వాయిస్, సుబేదారి:** వర్ధన్నపేట నియోజకవర్గం లోని 14వ డివిజన్ ఎనుమాముల సుందరయ్య నగర్ గ్రామానికి చెందిన యాట చందన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ అండర్- 19 బాక్సింగ్ కాంపిటేషన్ లో గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ కు ఎంపికైన సందర్భంగా బుధవారం సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు చందనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసి పోటీలకు వెళ్లేందుకు క్రీడా సామాగ్రితో పాటు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్, సుందరయ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు త్రికొవెల శ్రీనివాస్, యాట వీరస్వామి, డివిజన్ యూత్ నాయకులు నీలం రాజేష్, దేశరాజు వెంకటేష్, సంఘర్ బోయిన, రాజేష్ ఖన్నా, మండల నాగరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ:** అవినీతి నిరోధక శాఖ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో అవినీతి నిర్మూలన వారోత్సవాలలో భాగంగా ప్రభుత్వ మర్కజి ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీకి పది పాఠశాలల నుండి 30 మంది విద్యార్థులు హాజరయ్యారు. పోటీ అంశంగా "అవినీతి ఏ విధంగా ప్రజాస్వామ్యాన్ని, ఆర్థిక వ్యవస్థను బలహీన పరుస్తుంది " కేటాయించారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి ఏసీబీ ఇన్ స్పెక్టర్ డి.సమ్మయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో పిల్లలలో అవినీతికి సంబంధించిన అవగాహన కల్పించడం కోసం వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. పిల్లలు బాల్యం నుండి అవినీతి రహిత సమాజం నిర్మాణం ఆవశ్యకతను గ్రహించి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ మండల విద్యాశాఖ అధికారి ఎన్ విజయకుమార్, మర్కజి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి.రామారావు పాల్గొన్నారు .జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి ఆర్. గగన శ్రీ ఎనిమిదో తరగతి శ్రీనివాస గురుకుల్ హైస్కూల్ గెలుపొందగా, ద్వితీయ స్థానాన్ని జి యోష్ణప్రియ పదవ తరగతి టీడబ్ల్యూఎస్ డబ్ల్యూఆర్ ఎస్ బాలికలు భీమారం పాఠశాల విద్యార్థి గెలుచుకున్నారని ప్రకటించారు.

## ఆచరణకు నోచుకోని ఆరు గ్యారెంటీలు

### ఐఎఫ్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, వరంగల్:** కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు నేటికీ ఆచరణకు నోచుకోలేదని ఐ ఎఫ్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ విమర్శించారు. రైతు భరోసా, ఫీజు రీయింబర్స్మెంట్, మహాలక్ష్మి, ఉద్యోగ, ఉపాధి తదితర హామీలు ఎండమావులో నీళ్లచందంగా మిగిలిపోయాయని తెలిపారు. రాష్ట్ర కార్మిక వర్గానికి సంబంధించి కోటి 20 లక్షల మంది కార్మికులు ఉద్యోగులుగా పనిచేస్తున్న షెడ్యూల్డ్ పరిశ్రమల్లో కనీస వేతనాల జీవోలు నేటికీ విడుదల కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మూడు లక్షల మంది కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులు పర్మినెంట్ చేస్తామని, సింగరేణి సంస్థలో పనిచేస్తున్న 20 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, అండర్ గ్రౌండ్ బావులకు ప్రాధాన్యత ఇస్తామని మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత వాటిని విస్మరించడమే కాక ప్రశ్నిస్తున్న ప్రజల పైన నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల మాదిరిగానే రైతుల నుండి ఫార్మా కంపెనీలకు ఇంతనాల్ ప్రాజెక్టుల కొరకు అంటూ రకరకాల పేర్లతో బలవంతంగా భూములను సేకరిస్తున్నారని అందుకు నిరసనగా లగచర్ల, దిలావర్పూర్ తదితర ప్రాంతాల్లో ప్రజల పోరాటం ఫలితంగా ప్రభుత్వం వెనుకడుగు వేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. దశాబ్దాల తరబడి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను తెస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఆ లేబర్ కోడ్స్ అమలుకు రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ రూపొందించి అమలు చేయడానికి సిద్ధపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక సమన్యాయంలో భాగంగా ఎస్సీ వర్గీకరణకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కనుగుణంగా అవసరమేనా తగిన కార్యచరణ చేపట్టాల్సిన రాష్ట్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. అసంఘటిత రంగ కార్మికుల పరిస్థితులు మరింత దుర్భరంగా ఉన్నాయన్నారు.ఆటో అండ్ మోటార్ రంగంలో ట్రాన్స్ పోర్ట్ రంగంలో హమాలీ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి చట్టబద్ధ హక్కులు లేవని నేటికీ హమాలీ మోటార్ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు లేదని ఈ ఎస్ ఐ, పీఎఫ్, ప్రమాద బీమా సౌకర్యాలు లేవని పేర్కొన్నారు. స్వేచ్ఛ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పెద్దలు పీడిత ప్రజల కోసం ముఖ్యంగా ఆదివాసి దళిత మైనారిటీ బలహీన వర్గాల ప్రజల కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్న విప్లవకారులను బూటకపు ఎన్ కౌంటర్ల పేరుతో కాల్చి చంపుతున్నారని అన్నారు .అందులో భాగమే ఇటీవల ములుగు ఏరియాలో జరిగిన రెండు బూటకపు ఎన్ కౌంటర్లని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాస్వామ్యానికి మార్కని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐఎఫ్ టీయూ జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, జిల్లా నాయకులు సాంబయ్య, నర్సింగ్ జిల్లా సహాయ కార్యదర్శి కుమార్ నరసింగం రవి, ప్రదీప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం 43వ డివిజన్ పరిధిలోని పలు కాలనీల సుమారు రూ.3కోట్ల 11 లక్షల నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దశల వారీగా అన్ని డివిజన్ల లో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి కానీ, నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య మా దృష్టి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తామన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సా గు తు న్నా య ని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచామని, మళ్లీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను, డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్నీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశ్విని త తానాజి వాకడే, స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఈదుర్ల అరుణ – విక్టర్, టీపీపీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మానీ శేఖర్ రావు, మండల అధ్యక్షుడు వడ్డేపల్లి ప్రకాష్, డివిజన్ అధ్యక్షుడు చింత ప్రకాష్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు గంట నరేందర్ రెడ్డి, కొమురెల్లి యాదవ్, సుభాకర్ , యూత్ నాయకులు శివరాంకృష్ణ, బొబ్జి, నాయకులు, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగులకు అన్ని హక్కులు ఉంటాయి

### జిల్లా జడ్జి రమేష్ బాబు




**వరంగల్ వాయిస్, హనుమకొండ:** అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసు హన్మకొండ ఆద్వర్యంలో హెల్త్ డిపార్ట్ మెంట్ సహకారంతో దివ్యాంగుల వారోత్సవాలలో భాగంగా బుధవారం హనుమకొండలోని స్పందన మనో వికాస కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కల్గిన పిల్లల హక్కుల కోసం అవగాహన, సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేశారు. పిల్లలు డాన్సులు, పాటలు పాడి అతిధులను అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనరబుల్ జిల్లా జడ్జి రమేష్ బాబు విశిష్ట అతిథిగా క్షమ దేశ్ పాండే, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ హనుమకొండ, వరంగల్ జిల్లా జడ్జి సాయి కుమార్ , ప్రత్యేక ఆత్మీయ అతిథిగా డాక్టర్ అనితా రెడ్డి పాల్గొన్నారు. జిల్లా జడ్జి రమేష్ బాబు ప్రసంగిస్తూ ప్రత్యేక అవసరాలు కల్గిన బాలబాలికలను కంటికి రెప్పలా కాపాడు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ ఓ మదన్ కుమార్, అశోక్ రెడ్డి, సుచరిత, వసుధ, హరిత, రాజేందర్ రెడ్డి, డాక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ లో హిందూవులపై దాడులు ఆపాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వరంగల్ మహానగరంలో బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న అత్యాచారాలను వెంటనే నిలిపివేయాలని అన్యాయంగా అరెస్టు చేసిన ఇస్కాన్ సన్యాసి చిన్మయి కృష్ణ దాసును వెంటనే విడుదల చేయాలని కోరుతూ హనుమకొండ వేయి స్తంభాల దేవాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు జరిగిన మహా నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మార్తినేని ధర్మారావు, రాష్ట్ర నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు బింగి శ్రీనివాస్, కొత్త రవి, తక్కలపల్లి నిఖిల్ రావు, దొంతుల వాసుదేవ రెడ్డి, , నాగపూరి వెంకటేష్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# నెత్తుడి పిడికిలి ..



### శ్రీకాంత్ ఓదెలతో సినిమాకు గ్రీన్ సిగ్నల్

ప్రస్తుతం విశ్వంభర సినిమాతో బిజీగా ఉన్నాడు టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి. సోషియా ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమా షూటింగ్ దశలో ఉండగా.. మరోవైపు దసరా ఫేం శ్రీకాంత్ ఓదెలతో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు. అలా అప్‌డేట్ ఇచ్చేశారో లేదో..? సినిమా ఉండబోతుందోనని ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న అభిమానులకు స్టన్నింగ్ ఫొటోతో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. మెగాస్టార్ చిరంజీవితో పిడికిలి బిగించిన స్టిల్‌ను షేర్ చేశాడు. బ్యాక్‌డ్రాప్‌లో చిరు, శ్రీకాంత్ ముఖాలను కనిపించకుండా.. నెత్తుటితో పిడికిలి బిగించిన స్టిల్‌ను హైలెట్ చేస్తూ తీసిన ఫొటోను ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. సినిమా వయోలెన్స్‌గా (హింసాత్మకంగా) ఉండబోతుందని ట్వీట్ చేశాడు. ఒక్క స్టిల్‌తో సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు. శ్రీకాంత్ ఓదెల ఓ వైపు నానితో రెండో సినిమాను డైరెక్ట్ చేస్తూనే.. మరోవైపు మెగాస్టార్ సినిమాను లైన్‌లో పెట్టి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు. హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ మూవీని ఎస్‌ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించబోతున్నారు. ఈ ప్రాజెక్టులో చిరంజీవిని చాలా ఫ్రెష్ లుక్‌తో నయా అవతార్‌లో చూపించబోతున్నాడట.

## పుష్ప.2కు రాంగోపాల్ వర్మ సెటైర్లు





### ఇడ్లీ కథతో ఇన్‌స్టాగామ్రలో పోస్టు

ఏదో ఒక కామెంట్‌తో నెటిజన్లను ఓ వైపు ఆలోచింపజేస్తూనే.. మరోవైపు కొంత అయోమయానికి గురి చేస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తుంటాడు రాంగోపాల్ వర్మ. ఈ క్రేజీ డైరెక్టర్ నెట్టింట ఏది పోస్ట్ చేసినా అది ట్రెండింగ్ టాపిక్ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. పుష్ప 2 రిలీజ్‌కు ముందు రోజు డిసెంబర్ 4న బెనిఫిట్ షో వేసుకునేందకు రెండు రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతించాయి. ప్రతీ టికెట్ ధర రూ.800 (జీఎస్టీ లేకుండా)కు పెంచుకునేందుకు అవకాశమిచ్చాయి. సమకాలీన పరిస్థితులపై తనదైన శైలిలో ట్వీట్స్ చే స్తూ వార్తల్లో నిలిచే వర్మ ఇప్పుడు పుష్ప 2 ది రూల్ ధరల పెంపుపై నెట్టింట జరుగుతున్న చర్చ నేపథ్యంలో పుష్ప 2 ఇడ్లీలు.. అంటూ ఓ కథను షేర్ చేస్తూ తనదైన శైలిలో సెటైర్లు వేశాడు. సుబ్బారావు అనే వ్యక్తి ఒక ఇడ్లీ హోటల్ పెట్టి.. ప్లేట్ ఇడ్లీల ధరను రూ.1000గా పెట్టాడు. సుబ్బారావు అంత ధర పెట్టడానికి కారణం, వాడి ఇడ్లీలు మిగతావారి ఇడ్లీల కంటే చాలా గొప్పవని నమ్ముతున్నాడు. కానీ కస్టమర్‌కు సుబ్బారావు ఇడ్లీలు అంత వర్త్ అనిపించకపోతే, అతను సుబ్బారావు హోటల్‌కు వెళ్లడు. దీని వల్ల నష్టపోయేది సుబ్బారావు ఒక్కడే తప్ప, ఇంకెవ్వరూ కాదు. 'సుబ్బారావు ఇడ్లీల ధర సామాన్య ప్రజలకు అందుబాటులో లేదని ఎవరైనా ఏడిస్తే.. అది సెవెన్‌స్టార్ హోటల్ సామాన్యులకు అందుబాటులో లేదని ఏడ్చినంత వెర్రితనం'.. అప్పుడు లగ్జరీ కార్లపై, విలాసవంతమైన భవనాలపై, బ్రాండెడ్ బట్టలపై ఎలాంటి ఏడుపూ ఏడవనోళ్లు సినిమా టికెట్ ధరల మీదే ఎందుకు ఏడుస్తున్నారు..? వినోదం (ఎంటర్‌టైన్‌మెంట్) నిత్యావసరమా? ఇల్లు, తిండి, బట్టలు ఈ మూడిరటి కన్నా ఎక్కువ అవసరమా?.. వర్మ చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఎక్కువ రేట్ పెట్టి సినిమా చూడటం అనేది పర్సనల్ ఛాయిస్. మరి దీనిపై నెటిజన్లు, మూవీ లవర్స్ ఎలా స్పందిస్తారనేది చూడాలి.




## శోభిత.. చైతూ పెళ్లికి
## గెస్ట్ లిస్ట్‌లో ఉన్నది వీరే...!



అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున ఇంట పెళ్లి సందడి నెలకొంది. ఆయన పెద్ద కుమారుడు నాగచైతన్య వివాహం ఇవాళ నటి శోభితతో జరగనున్న విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెట్‌లో వీరి వివాహం పూర్తి సంప్రదాయ బద్ధంగా నిర్వహించనున్నారు. దాదాపు 8 గంటలపాటు పెళ్లి తంతు జరగనున్నట్లు తెలిసింది. ఇక ఈ వేడుకకు అక్కినేని, దగ్గుబాటి కుటుంబాలతోపాటు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు హాజరుకానున్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన ఫ్యామిలీతో కలిసి ఈ వేడుకకు హాజరుకాబోతున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిరచాయి. అదేవిధంగా అగ్ర కథానాయకులు చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్..ఉపాసన, మహేశ్ బాబు..నమ్రత, ప్రభాస్, లేడీ సూపర్ స్టార్ నయనతార, బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు, దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి సహా పలువురు అగ్ర తారలు, దర్శకులు హాజరుకానున్నారు.

పెళ్లి వేడుకలో భాగంగా ఇటీవలే కాబోయే కొత్త జంటకు హల్దీ వేడుకలు నిర్వహించిన విషయం తెలిసిందే. చై–శోభిత జంటను ఒకేచోట ఉంచి మంగళస్నానాలు చేయించారు. అనంతరం శోభితను పెళ్లి కూతురిగా ముస్తాబు చేసి మంగళహారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎరుపు రంగు చీరలో శోభిత మెరిసిపోతున్న ఫొటోలు ప్రస్తుతం ట్రెండిరగ్‌లో ఉన్నాయి. ఇక పెళ్లిలో శోభిత బంగారు జరీ వర్క్‌తో కూడిన కాంచీవరం చీరను ఎంపిక చేసుకున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా.. కాబోయే కోడలికి నాగార్జున ఖరీదైన కారు బహుమతిగా ఇవ్వబోతున్నట్లు తెలిసింది. ఇటీవలే నాగ్ రూ.2.75 కోట్లతో లెక్సస్ లగ్జరీ కారును కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. ఈ కారును కొడుకు, కోడలికి గిఫ్ట్‌గా ఇవ్వబోతున్నట్లు సమాచారం. దీంతోపాటు బంగారు ఆభరణాలు ఇలా ఖరీదైన బహుమతులు శోభిత కోసం సిద్ధం చేసినట్లు టాలీవుడ్ సర్కిల్ నుంచి టాక్.



## గోపీచంద్, సన్నిడియోల్
## ఇంట్రెస్ట్ న్యూస్

టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని బీటౌన్ డెబ్యూ ఇస్తున్నాడని తెలిసిందే. బాలీవుడ్ స్టార్ యాక్టర్ సన్నీడియోల్ హీరోగా ఎస్‌డీజీఎంగా రాబోతున్న ఈ చిత్రానికి జాట్ టైటిల్‌ను ఫైనల్ చేశారు. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఇప్పటికే మాస్ ఫీస్ట్ లోడిరగ్ అంటూ మేకర్స్ లాంచ్ చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. బుధవారం సాయత్రం 4:05 గంటలకు ఎక్జయిటింగ్, భారీ అనౌన్స్‌మెంట్ అంటూ కొత్త లుక్ విడుదల చేశారు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో బీటౌన్ స్టార్ యాక్టర్ రణ్‌దీప్ హుడా కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీకి టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. రిషి పంజాబి సినిటోగ్రాఫర్ కాగా.. అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైనర్‌గా పని చేస్తున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలపై మేకర్స్ రాబోయే రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారు.



# మాది ప్రజా ప్రభుత్వం

- ఏడాదిలోనే అద్భుత విజయాలు
- మార్చి 31లోగా వెయ్యి కోట్ల పనులు ప్రారంభం
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘన్ పూర్ :** మాది ప్రజా ప్రభుత్వమని, అంతుకే ప్రజా పాలన అందిస్తున్నామని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘన్ పూర్ మండల కేంద్రంలోని రైతు వేదికతో పాటు చిల్పూర్ మండల కేంద్రంలోని వరలక్ష్మి గార్డెన్స్ లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువరు లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ మార్చి 31 2025 లోగా స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలో వెయ్యి కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించే పూర్తి బాధ్యత తనదే అంటూ నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. స్టేషన్ ఘనపూర్ మరియు చిల్పూర్ మండలాలకు సంబంధించిన కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో స్టేషన్ ఘనపూర్ మండలానికి చెందిన 20మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రూ.20,02,320 విలువ గల చెక్కులతోపాటు 37మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ.11,24,500 విలువగల చెక్కులను అందించారు. అదే విధంగా చిల్పూర్ మండల కేంద్రంలోని వరలక్ష్మి గార్డెన్స్ లో చిల్పూర్ మండలానికి చెందిన 28మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రూ.28,03,248 విలువగల చెక్కులను అలాగే 20 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ.6,03,000 విలువ కలిగిన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# 5న ఫైకే రన్

- టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్
- విజయవంతం చేయాలంటూ పిలుపు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మహబూబాబాద్ పట్టణంలో 5వ తేదీ ఉదయం 6 గంటలకు నిర్వహించనున్న ముఖ్యమంత్రి క్రీడా కప్ 5కే రన్ ను విజయవంతం చేయాలని ప్రజాపాలన కోఆర్డినేటర్, టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా ఈ 5కె రన్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని యువతీ, యువకులు, సామాజిక కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఉదయం 6 గంటలకు కోర్టు సెంటర్ నుంచి నర్సంపేట బైపాస్ వరకు ఈ రన్ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నట్లు వెల్లడించారు. మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేందుకు వ్యాయామం, వాకింగ్, జాగింగ్, పరుగు ఎంతో దోహదపడుతుందన్నారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో గ్రామీణ క్రీడలు, సంస్కృతి, సంప్రదాయాలను వెలికి తీయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే క్రీడలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్ కప్ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వర్ధన్నపేట నియోజక వర్గ పరిధిలోని 43 వ డివిజన్ రాం గోపాలపురంలో వివిధ అభివృద్ధి పనులకు బుధవారం మేయర్ గుండు సుధారాణి స్థానిక ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి శంకుస్థాపన చేశారు. స్మార్ట్ సిటీ నిధులు రూ.3.11 కోట్ల వ్యయంతో సీసీ రహదారులు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు ప్రకటించారు. పనులను నాణ్యతతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడితే వేటు తప్పదని హెచ్చరించారు.

# దొందూ దొందే..

- కాంగ్రెస్ మోసాలపై బీజేపీ బైక్ ర్యాలీ
- ప్రారంభించిన జిల్లా నేతలు



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** పది సంవత్సరాలపాటు బీఆర్ఎస్ ప్రజలను మోసం చేస్తే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గత సంవత్సర కాలంగా ప్రజలను వంచనకు గురి చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందే అన్నారు. కాంగ్రెస్ గ్యారంటీల గారడీని, 6 అబద్దాలు.. 66 మోసాలను ఎండగడుతూ, కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలలు ప్రజలకు తెలిసేలా బుధవారం రంగశాయిపేటలోని మహంకాళి ఆలయం నుంచి పోచమ్మమైదాన్ జంక్షన్ వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, జిల్లా యాత్ర ప్రముఖ్ రత్నం సతీష్ షా, తూర్పు నియోజకవర్గం యాత్ర ప్రముఖ్ తాబేటి వెంకట్ గౌడ్ తోపాటు జిల్లా, డివిజన్ నాయకులతో కలిసి జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. దారి పొడుగునా అమలుకు నోచుకోని కాంగ్రెస్ గ్యారెంటీలపై నినదించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, నియోజకవర్గ యాత్ర సహ ప్రముఖ్ బైరి నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకల రఘునారెడ్డి, గడల కుమార్, మాచర్ల దీన్ దయాళ్, పైడ్ర ఆనంద్, మోర్చా జిల్లా అధ్యక్షులు మార్టిన్ లూథర్ కాసు శిల్ప, గోవింద్ సింగ్, భరత్ వీర్ మరియు రాష్ట్ర,జిల్లా నాయకులు,బిజెపి కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, బీజేవైఎం కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.



# భద్రకాళి హుండీ ఆదాయం రూ.79 లక్షలు

## ఆలయ ప్రాంగణంలో లెక్కించిన సిబ్బంది

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహా నగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో హుండీల ద్వారా రూ.79,36,043 ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి శేషుభారతి తెలిపారు. దేవాదాయ శాఖ పరిశీలకులు డి.అనిల్ కుమార్, ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేసు పర్యవేక్షణలో నిర్వహించిన హుండి లెక్కింపు కార్యక్రమంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు 130 మందితో పాటు దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా 326 యూఎస్ఏ డాలర్లు, 20 కెనడా డాలర్లు, 10 యూఏఈ దిరమ్స్, 25 ఇంగ్లండ్ పౌండ్స్, ఐదు ఆస్ట్రేలియ డాలర్లు, 10 సింగపూర్ డాలర్లు లభించినట్లు ఈఓ తెలిపారు. హుండీల ద్వారా వచ్చిన రూ.79 లక్షలను యూనియన్ బ్యాంక్ లోని ఖాతాలో జమచేసినట్లు ఆమె వెల్లడించారు.

# ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు సూచించారు. బుధవారం వరంగల్ ఓసిటీలోని క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. దాదాపు నాలుగు గంటల పాటు ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించిన కొండా మురళి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి వారి సమస్యలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పలువురి వినతులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజల శ్రేయస్సే పరమావధిగా ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని కొండా మురళి పునరుద్ఘాటించారు. అత్యవసరమైనవారు తనను ఏ సమయంలోనైనా కలవవచ్చన్నారు. ఓ సిటీ లోని క్యాంప్ కార్యాలయంతోపాటు, రామ్ నగర్ లోని తమ సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని కొండా మురళీధర్ రావు ప్రజలకు స్పష్టం చేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com